

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 9, మే 2024 | 8 పేజీలు

తప్పుచేయలేదు.. ఎవరినైనా ఎదుర్కొంటా : వైఎస్ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర–లింగాల: తాను ఏ తప్పుచేలయలేది, ఇందుకు ఎవరినైనా ఎదుర్కొంటానని కడప లోక్‌సభ వైసీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి తేల్చిచెప్పారు. లింగాలలో ఎన్నికల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు యల్లో మీడియా కుట్రలో పావులుగా మారి వివేకా హత్య కేసులో తనను తన తండ్రిని మా సోదరీమణులు కుట్ర పన్ని కేసులో ఇరికించారన్నారు. హత్య విషయంలో కుట్ర ఉందో ఎంత ఉందో తెలియదుకానీ, నన్ను మా నాన్నను ఇరికించి జగనన్నకు బురద అంటించేందుకు బాగా కుట్ర చేశారన్నారు. నా మనస్తత్వం గురించి ఈ ప్రాంత ప్రజలకు తెలుసునని, నేను ఏనాడు ఒకరికి కించపరచేలా వ్యవహారించలేదన్నారు. ఎప్పుడు కూడా నేరాలను ప్రోత్సహించలేదన్నారు. నేను ఏ తప్పు చేయలేదుకానీ మూడేళ్లుగా మానసిక వేదన అనుభవించానన్నారు. నేరం చేసిన వారు ఎలా చంపామని వివరంగా తెలిపిన వారు దర్జాగా బయట తిరుగుతున్నా వారిని అరెస్టు చేయలేదన్నారు. అకారణంగా -5లో

గొడ్డలితో మిగతా వాళ్ళనూ నరికేయండి

అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్ : వైఎస్ భారతిరెడ్డిపై షర్మిలా ఆగ్రహం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : కడపలో వై.సి.పి సింగిల్ ప్లేయర్ అంటూ వై.ఎస్ భారతిరెడ్డి ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపై ఏపి.సి.సి అధ్యక్షురాలు, ఎం.పి అభ్యర్థి వై.ఎస్ షర్మిలారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డి.సి.సి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేను నాకు ఒక ఓటు, వై.సి.పికి ఒక ఓటు వేయాలని ఎక్కడ అడగలేదన్నారు. వాళ్లే అధికారంలో వుండాలి, వాళ్లే గొడ్డలి తీసుకొని వారికి వ్యతిరేకంగా వున్న వారందరిని నరికి వేయాలి, వాళ్లే సింగిల్ ప్లేయర్ గా వుండాలి ఇదే నా భారతి స్ట్రాటజీ అని ప్రశ్నించారు. గొడ్డలితో అందరిని నరికి వేయండి మీరే సింగల్ ప్లేయర్ గా వుంటారన్నారు. ఈ రోజు వై.ఎస్ అవినాష్ రెడ్డి ఊరు దాటి పోవడానికి ఇక ఓటమిని ఒప్పుకొనే పరిస్థితులకు వచ్చి దొంగ పాస్ పోర్టులు కూడ తయారు చేసుకుంటున్నారన్నారు. ఆయన ఊరు దాటి పోయేదానికి ఎలా అయితే నేను తప్పించు కొని పోగలను, నేను ఓడిపోతే అరెస్టు ఖాయమని భయం పట్టుకుందన్నారు. ఏ.పి ప్రజలకు కాదు, కడప ప్రజలకు చెపుతున్నానను అవినాష్ రెడ్డి గెలిస్తే నేరం గెలిచినట్లు, రాజశేఖర్ రెడ్డి బిడ్డ ఓడిపోతే నేరం గెలిచినట్లు అన్నారు. కడప ప్రజలు అందరూ ఆలోచన చేయాలన్నారు. మీ ఎం.పిని కలవడానికి మీ జిల్లాలోనే మీకు వీలుండాలంటే రాజశేఖర్ రెడ్డి బిడ్డకు ఓటు వేయండి, మీ ఎం.పిని కలవడానికి మీరు జైలుకు వెళ్లాలంటే అవినాష్ రెడ్డికి ఓటు వేయండన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రేడియా గిఫ్ట్ పంపిన వై.ఎస్ షర్మిల :

వై.ఎస్ షర్మిలారెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రేడియో గిఫ్ట్‌గా పంపారు. మా ఏ.పి ప్రజల మన్ కి బాత్ మీరు వినండి, మీకు రాష్ట్రంలో అడుగు పెట్టే అర్హత లేదన్నారు. ముందు మీరు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. ఎన్నికల కోసం ఇన్నిసార్లు వచ్చిన మీరు అభివృద్ధి కోసం ఒక్కనాడైనా వచ్చారా అని షర్మిల ప్రశ్నించారు. మీ పై ఏ.పి ప్రజల తరపున ఛార్జ్ షీట్ ఇస్తున్నామన్నారు. మీకు దమ్ముంటే ఏ.పి ప్రజలకు ఇప్పుడైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అఫిడవిట్ రాసి ఇవ్వాలన్నారు.ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారానికి మళ్ళీ మన రాష్ట్రానికి వస్తున్నారన్నారు. ఇంత శ్రద్ధ మోడీ గాని...బీజేపీ గానీ మన రాష్ట్రంపై ఎప్పుడు పెట్టలేదన్నారు. హడావిడిగా ఎన్నికల కోసం ఈ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మనుషులుగా చూడటం లేదన్నారు. ఓటు వేసే యంత్రాలుగా చూస్తున్నారన్నారు. మీరు మమ్మల్ని మనుషులుగా చూసి ఉంటే 10 ఏళ్లలో ఒక్క హామీ అయినా నెరవేర్చక పోగా తీవ్రంగా అవమానించారన్నారు.

వెన్నుపోటు పొడిచారని, మాకు గౌరవం లేదు..విలువ లేదన్నారు. మోడీని అడుగుతున్నాం.. మీవి దిగజారుడు రాజకీయాలు అన్నారు. టిడిపితో బహిరంగ పొత్తు, జగన్ తో అక్రమ పొత్తు పెట్టుకున్నారు. మొదటి 5 ఏళ్లు బాబుతో...తర్వాత దత్తపుత్రుడుతో తొత్తూ పెట్టుకున్నారన్నారు. జగన్ దత్త పుత్రుడుగా బీజేపీకి అన్ని బిల్లులో సహాయం చేశారన్నారు. రాష్ట్రాన్ని మోడీకి జగన్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. రిలియాన్స్‌కి పదవులు ఇచ్చారని, గంగవరం పోర్టు ఆధానికి అప్పగించారన్నారు. చంద్రబాబుతో పొత్తు ఉందని చెప్తూ.. జగన్‌తో పొత్తు లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మైనారిటీ ఓటు బ్యాంక్ జగన్ వైపు వెళ్లే కుట్ర మోడీదన్నారు. మోడికి బైన్ఫిట్ అవ్వాలని చూస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోళ్ళు కాదన్నారు. మా ఆంధ్ర రాష్ట్ర ప్రజల మన్ కి బాత్ వినండి. మా ప్రజల పక్షాన మీకు ఛార్జ షీట్ మీకు పంపుతున్నాం. 10 ఏళ్లు మీరు చేసిన మోసానికి 10 ప్రశ్నలు పంపుతున్నామని, ముందు వాటిని సమాధానం చెప్పిన తర్వాతే ఆంధ్రలో అడుగు పెట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టు బాబు,జగన్ లు టెండరింగ్ పేరుతో మోసం చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయనందుకు క్షమాపణ చెప్పాలన్నారు. ఎందుకు పోలవరంకి నిధులు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రాజధాని లేదు అని మీకు తెలుసు, రాజధాని నిర్మాణానికి మీరు ఎందుకు సహకారం ఇవ్వలేదని ప్రశ్నించారు. మీకు కనీస భాధ్యత లేదా అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు -5లో

మండలంలో వైసీపీకి ఎదురుగాలి

రామనపల్లెలో వైసీపీ ఖాళీ

విశాలాంధ్ర – చెన్నూరు : మండలంలోని రామనపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుగా వీస్తోంది. ఆ గ్రామంలో బలమైన క్యాడర్ మొత్తం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇప్పటికే మండల క్లస్టర్ ఇంచార్జి బుజ్జన్న ఆధ్వర్యంలో బలంగా తెలుగుదేశం పార్టీ ఉన్నప్పటికీ, ఇప్పుడు రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ రామణ శ్రీలక్ష్మి, ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డిల రాకతో మరింత బలపడిందని ఆ గ్రామంలో చర్చించుకుంటున్నారు. వీరి రాకతో రామనపల్లెలో తెలుగుదేశం పార్టీకి మంచి మెజార్టీ వస్తుందని వీరంతా కష్టపడి ఏకతాటిపై నడిస్తే 1000 ఓట్లకు పైగా మెజార్టీ సాధించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. వీరందరూ కూడా రామనపల్లిలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో కూడా వీరి సత్తా ఏంటో చూపించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలోని రామనపల్లె, కొండపేట గ్రామాలలో ఒక్కో గ్రామంలో మూడు వేల ఓట్లకు పైచిలుకు ఓట్లు ఉన్నాయని అయితే ఇప్పుడు రామనపల్లి టిడిపి వైపు కావడం, కొండపేట కూడా టిడిపికి స్వల్ప మెజార్టీ వస్తుందన్న ఆశాభావాన్ని కొంతమంది మేధావులు, ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మిగిలిన గ్రామ పంచాయతీలలో కూడా టిడిపికి క్యాడర్ మంచి బలంగా ఉందని, ఆ గ్రామ పంచాయతీలలో కూడా టిడిపికి మెజార్టీ వస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ మండలంలో టిడిపి దూసుకుపోతుందని, వైసీపీకి ఎదురుగాలి వీస్తోందని తెలుస్తోంది అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

రాష్ట్ర డైరెక్టర్, సర్పంచ్ టిడిపిలో చేరిక: రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, రామనపల్లి సర్పంచ్ దీపిక, ఉపసర్పంచ్ పుత్తా వేణుగోపాల్ రెడ్డి, 5 మంది వార్డు సభ్యులు, 200 కుటుంబాలు పుత్త నరసింహారెడ్డి, పుత్త కృష్ణ చైతన్య రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరంతా రామనపల్లెలో వైసీపీకి బలమైన కేడర్‌గా ఇంతవరకు ఉండేవారు. ఇప్పుడు -5లో

టిడిపి పాలనతోనే అభివృద్ధి

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కడప నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాయని మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్ల అన్నారు. బుధవారం నగరంలోని పెద్ద దర్గా వద్ద తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి ల సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత చంద్రబాబు పరిపాలనలో నగరానికి త్రాగునీటి కోసం లింగంపల్లి మినీడ్యాం కొరకు సాంక్షన్ చేయించుకున్నమన్నారు. అప్పటినుండి అది అలాగే పెండింగ్లో పడిందన్నారు. అందుకే మళ్ళీ చంద్రబాబు అధికారంలోకి రావాలంటూ పెద్ద దర్గా వద్ద భారీ స్థాయిలో పార్టీలో చేరుతున్నామని ఆయన అన్నారు. అనంతరం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కడప నగరంలో ప్రజలు స్వేచ్ఛగా తిరగాలంటే కడపలో రాక్షస పాలనను తరిమికొట్టాలన్నారు. నగరంలో ఇద్దరు అన్నదమ్ములు రౌడీల్ల వ్యవహరిస్తు న్నారన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, రహంతుల్లా, జై కుమార్, బండి ప్రభాకర్, మన్సూర్, జావేద్, శివ కొండారెడ్డి, జిల్లాని భాష, కాశీం,షాం అహ్మద్, సర్కార్, అర్జున్ బిట్ట శ్రీధర్, ఉస్మాన్, తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశలాంధ్ర–: పులివెందుల: పరిధిలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఉద్యోగుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం డి ఈ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజల మంచి నీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలోఎప్పుడు కూడా చూడని ఎండలు ఈ సంవత్సరం ఉండడం విశేషమన్నారు. కావున ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలేంద్రాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో డిఈ ఈ గురు మోహన్ రెడ్డి, ఏఏఓ విజయలక్ష్మి, విద్యుత్ యూనియన్ నాయకులు, విద్యుత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర- పులివెందుల: పులివెం దుల పట్టణంలోని రోట రీపురంలో సుమారు 10 కుటుంబాలు బుధవారం బలిజ సంఘం అధ్యక్షు డు గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసిపిలో చేరాయి. వీరికి మున్సిపల్ ఇం చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పేదల కోసం నిత్యం అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇక నుండి రోజు పార్టీలోకి వలసలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలు సంతో షంగా ఉన్నారని తిరిగి మళ్లీ వైకాపా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లకు ప్రమాదం: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-పులివెందుల: బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లకు పెనుప్రమాదం పొంచివుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ అన్నారు. వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా బుధవారం స్థానిక పాల్‌రెడ్డి పంక్షన్ హాలులో సభాధ్యక్షుడు కృష్ణమూర్తి అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం విఫలం. 2014-2019 ఎన్నికల్లో అధికారం వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాదిగ ఉప కులాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోగా, వర్గీకరణను ప్రక్కదారి పట్టించడానికి మరొక కమిటీ పేరుతో నరేంద్ర మోడీ వర్గీకరణను కాలమాన చేయడానికి చూస్తున్నారని, దండు వీరయ్య మాదిగ దుమ్ము పట్టారు, కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణకు అండగా ఉండాలని విలేకరుల సమావేశంలో పార్టీ నేతలను కోరారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్ అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. సమావేశంలో పాల్గొన్న వారు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య, మాదిగ డప్పు చర్మకారుల రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాల లక్ష్మయ్య మాదిగ, కన్వీనర్ ప%ా% శివరాం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలయ్య మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి పుల్లయ్య, అంబకపల్లి అంజి, బాలు, మహేష్,భార్గవ, శ్రీరాములు, రవి, శివ,తేజ, శీను, గంగులయ్య రామకృష్ణ, మదూరు మహేష్, ఈశ్వరయ్య, గంగరాజు, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు నియోజకవర్గ బోయినపల్లి అబ్బ సాహెబ్ పేట మార్తమ్మ నగర్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎండి విజయ జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ 2 నెంబర్, అసెంబ్లీ అభ్యర్థికి ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల రెడ్డికి 4 నెంబరు మీద బటన్ నొక్కి మీ ఓటును కాంగ్రెస్ పార్టీకి వేయవలసిందిగా ప్రచారం లో కోరారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి 18 సంవత్సరములు నిండిన ప్రతి మహిళకు నెలకు 8333 రూ వంతున సంవత్సరమునకు లక్ష రూపాయలు వంతెన నేరుగా వారి అకౌంట్లో జమ చేయబడుతుంది. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన, కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన ఆంధ్రప్రదేశు ¿ ప్రత్యేకంగా ఈ పథకం అమలు చేయబడుతుంది. నెలకు 500 రూపా యలు వంతెన గ్యాస్ సిలిండర్ అందజేయబ డుతుం ది. అలాగే రైతులకు 2 లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేయబడుతుంది. ఇందిరమ్మ గృహ నిర్మాణం కింద ఐదు లక్షల రూపాయలతో పక్కా ఇల్లు కట్టించడం జరుగుతుందని ప్రచారంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల నరసింహ అచ్యుత రాజు సాంబయ్య బండి జకరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 22nd April, 2024 of Hon'ble Supreme Court in WP(Civil)No.536of2011(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **P. DWARAKANATHA REDDY,** S/o Late P.LAKSHMANA REDDY @ P. LAKSHMU REDDY, D.No. 1-97, Yerrathivaripalli (Village), Sadum - 517123

Name of political party :**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
Independent candidates should write □Independent" here)
Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024**
Name of Constituency : **162- THAMBALLAPALLE ASSEMBLY CONTITUENCY**

I, **P. DWARAKANATHA REDDY,** (name of candidate), a candidate for the above mentioned election, declare for publication formation the following details about my criminal antecedents:

A Pending Criminal Cases

S.No.	Name of Court	Case No. & dated	Status of Cases(s)	Section(s)of Acts concerned and brief description of offence(s)
01.	Addl.Judicial Magistrate of Court Punganur	C.C.No. 290/ 2018	Pending	Section 147, 148,153A,354 and 353 First Class 149 IPC on 14.08.2018, 11AM at Suraiahga-ripalle, H/o, somala Mandal. The Accused an formed them selves were into unlawful assembly with a common object and armed with deadly weapons like stones & sticks and beat K.Sreenivasulu Naidu with stones and Prasad caught hold of tuft of madhulatha and attacked munichandraiah and others and pushed police perso-nal with out caring their words hence the offence.
02.	Senior Civil Judge Piler	SCNo.324/ 2017	Pending	147,148,324,427,506 and 307149 IPC. On 27.08.2023 at about 6PM at near Vinayaka Public School, Sodam Village and Mandal. The accused were Criminally assaulted on the complainant and his followers with rods, sticks and stones etc. and caused bleeding injury on his left hand with intent to kill him and car also damaged glass of complainant□s due to political rivalry.

(B) Details about cases of conviction for criminal offences.

S. No	Name of Court& date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL

P.DWARAKANATHA REDDY, S/o P. Lakshmu Reddy,
D.No. 1-97, Yarrathivaripalle, Sodum-517123, Ph: 9491030131

ఆశాలకు ఎన్నికల అలవెన్స్ ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ - యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : సార్వత్రిక ఎన్నికల బూత్‌ల వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించుఆశా కార్యకర్తలకు ఎన్నికల అలవెన్స్ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు.మరియమ్మ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 13 వ తేదీ జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికలు జరుగు బూత్‌లవద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎన్నికల విధులకు హాజరవుతున్న ఆశా కార్యకర్తలకు ఎన్నికల అలవెన్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల డ్యూటీలు నిర్వహిస్తున్న అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులకు సిబ్బందికి ప్రభుత్వం అలవెన్స్‌లు చెల్లిస్తుందని వారి తరహాలోనే ఆశా కార్యకర్తలకు అలవెన్స్ లు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ ఎన్నికలలో బూత్‌ల వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించు ఆశా వర్కర్స్ అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.శాంతమ్మ, కోశాధికారి సి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

మోసాలు చేయడానికి వైసీపీ సిద్ధం

టీడీపి నేత మల్లెల రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రైతులను, నిరుద్యోగులను, కార్మికులను, ఉద్యోగులను మోసాలు చేయడానికి వైసీపీ సిద్ధంగా ఉందని మండల టీడీపీ నేత మల్లెల రవీంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం మండలంలోని దోడియం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ డియస్సి పేరుతో నిరుద్యోగులను నట్టేట ముంచిన ఘనత సీఎం జగన్ కె చెందుతుందని ఏద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే ఒక వారంలో సీపీయస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే తుంగలో తొక్కి ఉద్యోగులపై కేసులు మోపారని అందుకు తగిన ప్రతిఫలం పొందెందుకు సీఎం జగన్ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. కడప ఎంపీ అవినాష్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఇరువురు అభివృద్ధిని మరచి వ్యక్తిగతంగా ఆదాయం పెంచుకున్నారని ఆరోపించారు.ఉక్కు పరిశ్రమ పేరుతో సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే జిల్లా ప్రజలను మోసం చేశారని అందువల్ల రానున్న ఎన్నికలలో ముగ్గురిని చిత్తుగా ఓడించాలని ఓటర్లను కోరారు. కడప పార్లమెంట్ కు టీడీపీ అభ్యర్థి గా పోటీచేస్తున్న భూపేష్ కు సైకిల్ గుర్తు కు కూటమిఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి కమలం గుర్తు కు ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమం లో భాస్కర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,నీలి సుబ్బారాయుడు, సుధాకర్ యాదవ్,వడ్డీకాసులు గురుభాస్కర్,వడ్డే రామాంజి, రవీంద్ర, దేవిడ్,గురుబాబు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **AMZATH BASHA SHAIK BEPARI, S/o Late Abdul Khader Shaik Bepari, R/o C-17-284 (NEW) 19/420 (OLD), S.F.S. Street, Kadapa YSR Kadapa District - 516001.**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election: **GENERAL ELECTION TO THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Name of Constituency: **126 - KADAPA ASSEMBLY CONSTITUENCY**

I AMZATH BASHA SHAIK BEPARI a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Hon'ble Judicial Magistrate of 1st Class Mydukur. YSR District AP	Crime No.418 of 2018 dated 08.08.2018	Charge sheet is not filed	U/Sec 341 IPC Punishment for wrongful restrain, U/sec 188 of IPC disobedience to orders duly promulgated by public servants, and U/sec 34 of IPC acts done by several persons in furtherance of common intention.

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

House of people 126 Kadapa Assembly constituency

Sd/- AMZATH BASHA SHAIK BEPARI
126 - KADAPA ASSEMBLY CONSTITUENCY

ఓటర్లకు పంచుతున్న నగదు సీజ్

విశాలాంధ్ర-మదనపల్లెలో: ఓటర్లకు డబ్బు పంచుతున్న కౌన్సిలర్ దగ్గర ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు బుధవారం మధ్యాహ్నం రూ.8.68,500 లక్షల నగదును సీజ్ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి శ్రావణి కథనం మేరకు మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె 33వ వార్డు కౌన్సిలర్ ఎంవి.రమణకు చెందిన గాయత్రి సిల్క్ హౌస్ లో రూ. 5,68,500లక్షల నగదు, 7 ఓటరు స్లిప్పులు, 6 గుర్తింపు కార్డులు కలిగి ఓటర్లకు కౌన్సిలర్ డబ్బు పంచుతుండగా సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి సిల్క్ హౌసులో సోదాలు జరపగా రూ. 8.68,500 లక్షలు నగదును సీజ్ చేసి, కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన నగదును రెండవ పట్టణ పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు.

భార్యపై భర్త కత్తితో దాడి

విశాలాంధ్ర-మదనపల్లి : యువకుడితో రూంలో ఉన్న భార్యను స్థానిక మహిళలు భర్తకు పట్టించడంతో ఆగ్రహించిన భర్త ఆమె ప్రియున్ని వదిలేసి భార్యపై కత్తితో దాడి చేశాడు. మదనపల్లెలో తీవ్రకలకలం రేపిన ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం మదనపల్లె బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె తండాలో జరిగింది. స్థానికులు, ఆస్పత్రి ఔట్‌పోస్ట్ పోలీసుల కథనం మేరకు నెల్లూరు జిల్లా, ఆత్మకూరుకు చెందిన పి. మధు భార్య శిరీషతో బ్రతుకు దెరువుకోసం ఏడేళ్ల క్రితం వచ్చి స్థానిక నక్కలదిన్నె తండాలో స్థిరపడ్డాడు. చిప్పిలికి చెందిన మేస్త్రి నాగరాజు వద్ద భవన నిర్మాణం పనులకు మధు వెళ్ళేవాడు. ఈ క్రమంలో మేస్త్రి నాగరాజు కొడుకు రాము భవన కార్మికుడు మధు భార్య శిరీషతో వివాహేతర సంబంధం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో రఘు, శిరీష ఇద్దరు తలుపులు గడియపెట్టుకుని ఇంట్లో ఉండడంతో స్థానిక మహిళలు గుర్తించారు. వెంటనే శిరీష భర్తకు సమాచారం అందించి గడియ పెట్టి ఇంట్లోనే ఇద్దర్ని బందించారు. భవన నిర్మాణం పనుల నుంచి ఇంటికి చేరుకున్న శిరీష భర్త మధు కు అక్కడి మహిళలు రఘును పట్టించారు. భార్యభాగోతం కళ్లారా చుసిన భర్త మధు ఇంట్లో ఉన్న చూర కత్తితో భార్య పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆమెకు తొడలో గాయమైంది. 108 సిబ్బంది గాయపడ్డ మహిళను జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

జూన్ 1 నుండి తరగతులు నిర్వహణ

విశాలాంధ్ర-గాలివీడు: 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాలు మోహిద్దీన్ బాషా,కలశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అధ్యాపక బృందం విద్యార్థులతో కలసి కరపత్రాలను పంపిణీ చేస్తూ లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రంలో పలు ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలల నిర్వహణకు అనుమతులు మంజూరు చేయగా అందులో గాలివీడు మండలం కూడా ఉండటం విశేషం.అందులో భాగంగా కో ఎడ్యుకేషన్ ద్వారా ఎంపీసీ, బైపీసీ,సీఈసీ విభాగాల్లో ఒక్కో గ్రూపుకు గాను 40 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ విద్యాసంవత్సరం నుండి తరగతుల నిర్వహణ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలశాల ప్రిన్సిపల్ స్పష్టం చేశారు.

గప్ చుప్ ..

అంతర్గత విషయాలు బయటకు చెప్పొద్దు

సిబ్బందికి అధికారి ఆదేశం

కోడ్ ఉన్నా పరిపాలనా సౌలభ్యం కొరకే బదిలీలంట

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-కడప : అంతర్గత విషయాలు బయటకి వెళ్లాల్సిన అవసరం లేదు .ఇక్కడ సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ఇక్కడ జరిగిన బదిలీలు పరిపాలన సౌలభ్యం కోసమే .ఇలాంటి వాటిని బయటికి చెప్పాల్సిన అవసరమేంటి? అంటూ జిఎంసి అధికారి అక్కడ ఉద్యోగులు, సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం "కడప జిఎంసి లో వారికి కోడ్ నిభందనలు వర్తించవా" అనే శీర్షికన విశాలాంధ్ర లో బుధవారం ప్రచురితమైన వార్త పై అక్కడి అధికారులు అలర్ట్ అయ్యారు..వార్త రావడంతో అధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని ఏమైనా సమస్యలు ఉంటే సర్దుబాటు చేసుకోవా లి కానీ పత్రికల్లో వచ్చే దాకా వెళ్ళకూడదు. అని సూచిం చినట్లు సమాచారం. జిఎం సి లోని ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఈ మేరకు సమావేశమై విశాలాంధ్రలో కథనం రావడం పై వైద్య కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. సురేఖ పరిపాలన విభాగం సిబ్బంది తో మాట్లాడి ఏవైనా సమస్య లు ఉంటే నా దృష్టికి తీసుకురావాలన్నాట్లు తెలిసింది.మన సమస్యలు మనమే తీర్చుకోవాలని, పరిపాలన సౌలభ్యం కోసం పోస్టింగ్ లు వేసుకొన్నామని తెలిసింది.ఇంటర్నల్ విషయాలు బయటకు చెప్పకూడదని అన్నారని తెలిసింది. ఈ రోజు వచ్చిన వార్త మీద వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖను వివరణ కోరగా రేపు ఉదయం 11 గంటలకు పంపిస్తానని డీఎంఇ చెప్పారు.

కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై, విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో 50 డివిజన్‌ల కార్పొరేట్ ఇంచార్జిలతో ముఖ్యమైన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, అభ్యర్థి అఫ్జల్‌ఖాన్, 50 డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరు తప్పకుండ కష్ట పడాలని అఫ్జల్‌ఖాన్ తెలిపారు. అంతే కాకుండా అన్ని డివిజన్‌లలో బూత్ కమిటీ వ్యక్తులను తప్పకుండ ఈ ఎన్నికలలో పెట్టాలని, వార్డ్ ఇంచార్జిలతో మాట్లాడారు. అనంతరం నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిలరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా, అఖండ మెజారిటీతో గెలిపించాలని మాట్లాడారు. అంతే కాకుండా ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ అన్న కోసం కూడా ప్రతి ఒక్కరు కూడా కష్ట పడాలని అన్నారు.ఎప్పుడు నుంచో మన కాంగ్రెస్ పార్టీకి కడప జిల్లా కంచుకోట, ఆ కంచు కోటను ఇప్పుడు మళ్ళీ మనం ఎమ్మెల్యేకి, ఎంపీకి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలిపారు. ముఖ్యంగా ఇప్పుడు మనకు కావాల్సింది మన కాంగ్రెస్ పార్టీ పాత, కొత్త, కార్యకర్తలు అందరిని కలుపు కొని పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, కిషోర్, అలీఖాన్, లూయిస్, అమీర్, కుళాయిప్ప, సుజాత రెడ్డి, ఎంపీ సురేష్, లావణ్య, హరి, సల్లావుద్దీన్, నజీర్ ఖాన్, జాకీర్,ఖాదర్ ఖాన్, రహమాతుళ్ళ ఖాన్, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

కడప లోక్‌సభ వైసీపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో అభివృద్ధి కొనసాగాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని కడప లోక్‌సభ వైసీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఆయన స్థానిక శ్రీవారి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రజలను ఉద్దేవించి మాట్లాడు తూ పులివెందుల అంటే అభివృద్ధికి చిరునామా అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు పులివెందుల అంటే ఎంతో మమకారం, అప్యాయత ఉందన్నారు. అందుకే పులివెందుల పట్టణం నలుదిశలా కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ వరకు పులివెందుల ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పట్టణంలోని రాణితోపు, వైఎస్సార్ పార్కు, శిల్పారామం, గరెండాల వంక తదితర ప్రాంతాలు పులివెందులకు అభివృద్ధికి చిహ్నాలన్నారు. ఒక్కసారి పులివెందుల అభివృద్ధిని చూస్తే మళ్లీమళ్లీ చూడలనిపించే కోరిక ప్రజల్లో కలుగుతుందన్నారు. ఇక చంద్రబాబు మేనిపెస్టోలో చూస్తే ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందన్నారు. కనీసం మోడీ ఫోటో కూడా వేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. 2014లో బిజెపి, టీడీపీ, జనసేన పార్టీలు జతకట్టాయని, కానీ అధికారంలోకి వచ్చిన అనంతరం హామీలన్నీ చంద్రబాబు విస్మరించారని ధ్వజమెత్తారు. అందులో సూపర్‌సిక్స్ అంటే ఆరు అపద్దాలని ఎద్దేవాచేశారు. కానీ 2019 ఎన్నికలల్లో వైసీపీ హామీలిచ్చిన ప్రతి ఒక్కటి నెరవేర్చారన్నారు. ఇక సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు ప్రత్యర్థులు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్న వాలంటీర్లను దూరం పెట్టడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారన్నారు. చంద్రబాబు పన్నిన కుతంత్రాల వల్ల వాలంటీర్లు దూరంగా ఉండిపోయారని, దీని ఎంతో మంది వృద్దులు వడదెబ్బతో చనిపోయారన్నారు. చంద్రబాబు దురాగతానికి వృద్దులు చనిపోవడం బాధిస్తోందన్నారు. సుమారు 18 నెలల క్రితం ఇక్కడే చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన పేరిట సమావేశం ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబు అడుగు పెట్టినప్పటి నుంచి వర్షాలు కూడా దూరమయ్యాయన్నారు. ఇప్పుడిప్పుడే వర్షాలు కూడా ప్రారంభమవుతున్నాయని, వరుణదేవుడు కూడా వైసీపీ విజయానికి స్వాగతం పలుకుతున్నాని తెలిపారు. ప్రత్యర్థులు ఏకమైనా వైసీపీ అభ్యర్థుల గెలుపు ఆపడం ఎవరితరం కాదని తేల్చిచెప్పారు. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి తనను భారీ మెజారిటీతో గెలిపించాని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ విజయవంతమైంది. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడంతో పులివెందుల జనసంద్రమైంది.

FormatC-1

(for candidate to publish in Newspapers ,TV) Declaration about criminal cases
(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in WP(Civil)No.536 of 2011(Public Interest Foundation &Or's. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **VISWANATHA NAIK BUKKE, D.NO. 5-32-A, KUPPAGUTTAPALLI VILLAGE, BHAGAMPALLI POST, T.SUNDUPALLI MANDAL, ANNAMAYYA DISTRICT, : ANDHRAPERADESH - 516130.**
Name of political party : **COMMUNIST PARTY OF INDIA**
name of the constituency :**125 - RAJAMPETA ASSEMBLY CONSTITUENCY,**
Name of Election : **ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY 2024 (GENERAL)**
I, **VISWANATHA NAIK BUKKE**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Cr. No	Sec. of Law	Police station	Stage of the Cases
1	419/2023	U/sec.353 r/w 43 IPC Date of FIR: 13.09.2023	Rayachoty UG PS	Case posted for Appearance of Accusea in AJFCM court Rayachoty vide C.C.No. 748/2023
2	20/2024	U/sec.143,341,285 r/w 34 IPC Date of FIR: 08.01.2024	Rayachoty UG PS	Case posted for Appearance of Accusea in AJFCM court Rayachoty vide C.C.No. 57/2024

B)Details about cases of conviction for criminal offences

Sl. no.	Name of the Court& date(s) of order(s)	Description of offence & punishment imposed	MaximumPunishment Imposed
	NIL	NIL	NIL

Sd/- VISWANATHA NAIK BUKKE,
MLA CONTESTING CANDIDATE, RAJAMPETA,
ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY 2024 (GENERAL)

షర్మిలమ్మకు మద్దతుగా సింగం సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-వేంపల్లె: కడప లోక్‌సభ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డికి మద్దుతుగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగం రామకృష్ణారెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో బలమైన బంధువర్గం ఉన్న ఆయన ఇటీవల కాలంలో ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. శ్రీ నేపథ్యంలో కడప లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైఎస్ షర్మిల రెడ్డి మద్దతుగా ఆయన చక్రాయపేట మండలంలోని అద్దాలమర్రి, కుమార కాలువ, చెరుకుంపల్లి, అలాగే వేముల మండలంలోని రాచ కుంటపల్లి, భూమయ్యగారిపల్లె, కోట తదితర గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజన్న బిడ్డగా వైఎస్ షర్మిలారెడ్డికే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు నెరవేర్చడం ఒక్క షర్మిలారెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ విషయం ప్రజలకు కూడా బాగా తెలుసన్నారు. అందువల్ల షర్మిలారెడ్డి విజయం దాదాపు ఖాయమైందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి షర్మిలా రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ధ్రువ కుమార్ రెడ్డిల హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వైసీపీ ఎంపీటీసీ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం పట్టణంనకు చెందిన వైస్సార్సీపీ ఎంపీటీసీ సభ్యురాలు సుకన్య తో పాటు కుటుంబ సభ్యులు, అనుచరులు మంగళవారం రాత్రి జమ్మలమడుగు కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సమక్షంలో కూటమి లో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి తరుపున పోటీలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదేవిదంగా జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గం కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగరాజు, కూటమి కొండాపురం ఇంచార్జ్ చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో కొండాపురం నకు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీ లో చేరారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియచేసారు.

మిగతావాళ్ళనూ నరికేయండి

(మొదటి పేజీ తరువాయి) క్షమాపణలు చెప్పాలని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ఆంధ్ర రాష్ట్రానికి తలమానికమన్నారు. వైజాగ్ స్టీల్ ను అమ్మాలని చూస్తున్నారన్నారు. నష్టాల్లో నెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఆదుకోవడం పక్కన పెట్టి అగమ్య గోచరంగా మార్చారన్నారు. వైజాగ్ స్టీల్ పై మీరు క్షమాపణలు చెప్పాలన్నారు. విభజన హామీలు ఒక్కటి కూడా వెరవేర్చలేదన్నారు. ఇందుకు మీరు సమాధానం చెప్పాలన్నారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా...ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదన్నారు. వివేకా హత్య విషయంలో అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయాలని సిబిఐ చూసిందని, సిబిఐనే తన్ని తరిమేశారన్నారు. అప్పుడు మీరు ఏం చేశారు ? అరెస్ట్ కాకుండా అడ్డుకున్నది మీరే అన్నారు. మీ దత్త పుత్రుడు కి మద్దతుగా ఉన్నది మీరన్నారు. మీకు ఈ రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు లేదన్నారు. ముందు మా 10 ఛార్జ్ షీట్‌లో అన్న ప్రశ్నలకు సమాధానం రాసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

..ఎవరినైనా ఎదుర్కొంటా

(మొదటి పేజీ తరువాయి) మా నాన్నను 385 రోజులు జైలులో పెట్టారన్నారు. అన్ని విషయాలకు భవిష్యత్‌లో సమాధానాలు దొరుకుతాయని పేర్కొన్నారు. అప్పుడు వారు ఏ విధంగా చెబుతారో వినాలని ఉందని అవినాష్‌రెడ్డి వెల్లడించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా కడప లోక్‌సభ అభ్యర్థి తనను అఖండ మెజారటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో లింగాల మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వైసీపీకి ఎదురుగాలి

(మొదటి పేజీ తరువాయి) చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు, వైసీపీలోని అరాచకాలు కలిపి వీరిని టిడిపిలో చేరేందుకు దోహదపడ్డాయని రామన శ్రీలక్ష్మి పుత్ర వేణుగోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. రామనపల్లెలో వెయ్యి ఓట్లకు పైగా మెజార్టీ తెచ్చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

వైసిపి సభ్యత్వానికి రాజీనామా: రామనశ్రీలక్ష్మి పుత్రా వేణుగోపాల్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మహేంద్ర రెడ్డి వీరి అనుచరవర్గం మొత్తం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, శివారెడ్డి, రామకోటి రెడ్డి, రానా ప్రతాపరెడ్డి, గ్రామ నాయకులు ముక్తియార్, శ్రీనివాసులు రెడ్డి, మన్నూరు అక్బర్, వేల్పుల సుబ్రహ్మణ్యం, నాగేంద్ర మండల నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

FormatC-1

(for candidate to publish in Newspapers ,TV) Declaration about criminal cases
(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in
WP(Civil)No.536 of 2011(Public Interest Foundation &Or's. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **GALI CHANDRA, D.NO: N-10-357, SAI PETA, YSR DIST. ANDHRAPRADESH - 516001**
Name of political party : **COMMUNIST PARTY OF INDIA**
name of the constituency :**130 - KAMALAPURAM ASSEMBLY CONSTITUENCY,**
Name of Election : **ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY 2024 (GENERAL)**

I, **GALI CHANDRA**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Cr. No	Sec. of Law	Police station	Stage of the Cases
1	8/2019	U/sec.151 Cr.PC	Kadapa 2 town UG PS	This case all the respondentswere B/O before MEM
2	329/2018	U/sec151 Cr.PC	Chennuru PS	All the respondents were B/o before MEM, chennuru vide MC No.58/2018. Dt. 29.12.2018
3	177/2020	U/sec. 151 Cr.PC	Chennuru PS	Respondents were B/o vide MC No. 47/2020 Dt. 12.12.2022
4	480/2015	U/sec. 143,188, 34, 341-IPC	Kadapa 1 town PS	Case charged on 16.03.2017 and it is PT vide CC No. 476/18
5	140/2019	U/sec. 107 Cr.PC	Kadapa 1 town PS	All the respondents were B/o before MEM
6	765/2022	U/sec.188,290, 341 IPC	Jammalamadugu (U) PS	Caseis UI for arrest of the accused
7	446/2022	U/sec. 341,188 r/w 34 IPC	C.K.Dinne	Under investination special prohibition excise affences Kadapa

B)Details about cases of conviction for criminal offences

Sl. No	Cr. No	Sec. of Law	Police station	Stage of the Cases
1	139/2020	U/sec. 188-IPC,	Chennuru PS	Case ended in conviction vide fine 500 CC No.293/2022 Dt. 12.03.2022
2	292/2017	U/sec. 143,188 r/w	Kadapa 1 town PS	Accused A1 to A6 Convicted U/s 252 Cr.P.C and fined Rs.100/- to each vide STC No.2036/18, Dt. 28.11.18

Sd/- GALI CHANDRA,
MLA CONTESTING CANDIDATE, KAMALAPURAM,
ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY 2024 (GENERAL)

గ్రామాలలో దూసుకెళ్తున్న ఎన్డీఏ కుటమి

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలం 12 గ్రామపంచాయతీలలో ఎన్డీఏ కూటమి పార్టీ దూసుకు పోతుందని ప్రతి ఒక్కరినీ సూపర్ సిక్స్ పథకాలు ఎంత గానో ఆకర్షిస్తున్నారని అట్లూరు మండలం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జయ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్ కాలనీలలో, మరియు కుంభగిరి గ్రామ పంచాయతీలో కువైట్ ఎన్నారై పాలకొండు రాజశేఖర్ రెడ్డి, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, రొండ రఘురాం రెడ్డిలు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ల ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ బద్వేల్ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య కు కమలం గుర్తుపై కడప పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నర్సారెడ్డి,నర్సారెడ్డి, పొత్త పి నరసింహ, గంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, కోనయ్య, మస్తానయ్య, హరి ప్రసాద్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పరమేష్ యాదవ్, బత్తల లక్ష్మీ నరసయ్య, దేవర వెంకటేష్, ఈరి గోపాలయ్య, రేవూరి రాజా, పుట్లంపల్లి వెంకటయ్య, టైలర్ అయ్యావారయ్య, మున్నూరు నరసింహ, బాలకృష్ణ, నాగేష్, నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న పెంచలయ్యను పరామర్శించిన రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని అట్లూరు గ్రామం రజక కుటుంబానికి చెందిన చిన్న పెంచలయ్య కుమారుడు పెద్ద పెంచలయ్య గత కొంతకాలంగా ఊపిరితిత్తులు, లివర్ సమస్యలతో వివిధ వైద్యశాలలకు వెళ్లి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య పెద్ద పెంచలయ్య అట్లూరు గ్రామంలోని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సమయంలో రెడ్డయ్యను చూడగానే బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు. వారి బాధను చూసి రెడ్డయ్య కూడా కన్నీటి పర్యంతమయ్యారు. వెంటనే వారిని అక్కున చేర్చుకుని నేను ఉన్నాననీ మీకేమీ కాదని భరోసా ఇస్తూ భవిష్యత్తులోనూ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండటానని హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా కోలుకోవాలని శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దేవున్ని ప్రార్థించారు. బాధితులను పరామర్శించిన వారిలో బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, పొత్తపి నరసింహ, పాత అట్లూరు ఈశ్వర్ రెడ్డి, కాసల టైలర్ ఐవారయ్య, రజిక నాయకుడు పుట్లంపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బూత్ ఇంఛార్జీలకు దిశానిర్దేశం చేసిన బత్యాల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఇంఛార్జీలు ఏలా వ్యవహరించాలి అనే దానిపై తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు బూత్ ఇంఛార్జీలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం టౌన్ లోని బత్యాల స్వగృహంలో ఏర్పాటు చేసిన బూతు ఇంఛార్జీల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ టౌన్ పరిధిలోని 22 పోలింగ్ బూత్ లలో వైసిపి మోసాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.మోసాలు జరిగినా, దౌర్జన్యాలు చేసినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. ప్రతి బూత్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై వ్యూహాత్మకంగా ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్, పోతురాజు నవీన్, పులెల రమేష్ బాబు, లాల్ భాష, మౌలా పఠాన్, శోడిశెట్ట భాస్కర్, చెన్నంశెట్టి బాలయ్య, కొమరాల రాజశేఖర్, యామల ఈశ్వరయ్య, పోతురాజు సుమన్, మస్తాన్, కటారు అలివేలమ్మ, సయ్యద్ మెహతాజ్ బేగం, ఉత్తరాది శివకుమార్, వరికూటి నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఆకట్టుకుంటున్న సూపర్ సిక్స్ పథకాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్6 పథకాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విఎస్ అమీర్ బాబు అన్నారు.బుధవారం కడప నగరంలోని 48 వ డివిజన్ రియాజ్ హాల్ దగ్గర ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మాధవి రెడ్డి కడప పార్లమెంట్ అభ్యర్థి బుపేష్ రెడ్డి నీ గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర బాబు గారు ప్రవేశపెట్టిన సూపర్ సీశు పథకాల గురించి వివరిస్తూ మరియు జనంలో ఉన్న ప్రజాదారణ చూసి కచ్చితంగా మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మరియు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది మరియు ప్రతి మహిళ ఎక్కడికి వెళ్లిన బస్సులలో ఆర్టీసీ చార్జీలు ఫ్రీ. నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపాయలు, ఇవ్వడం జరుగుతుంది. మరియు వికలాంగులకు నెలకు 6000 పింఛను, వృద్ధులకు 4000 పింఛను ఇటువంటి మరెన్నో మంచి మంచి పథకాలు అన్ని మనకు రావాలంటే మళ్ళీ మనందరం తిరిగి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని తప్పకుండా చేసుకోవాలని చెప్పి ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు,కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి , పెనుబాల ఓబులేసు, రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ మాస కోదండరాం,రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప నగర మైనార్టీ మాజీ అధ్యక్షులు ఇమ్రాన్,ఇప్పర్ల నాగేంద్ర నాయుడు,గౌస్ పీరు, నూర్ భాషా, అబ్దుల్ రసూల్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం కొరపాటిపల్లి గ్రామ పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, అడ్వైజర్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, అప్కోకాబ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల ఉపాధ్యక్షులు చిన్న రాజశేఖర్.మండల ఉపాధ్యక్షులు సి భాష, పి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్లు నాగేష్. రవి. నారాయణరెడ్డి. రామయ్య. రామచంద్రుడు. డాక్టర్ మాబు, వెంకట్ రెడ్డి. భాస్కర్ రెడ్డి. వెంకటరామిరెడ్డి. ఎంపీటీసీ వెంకటేశ్వర్లు సీతారాం రెడ్డి ఎల్లారెడ్డి. ఎల్ ఓబయ్య. రాళ్లపల్లి నరసింహులు. పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు పాలనను ప్రజలు నమ్మరని 25 వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్.హరేంద్రనాథ్. ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కడప. ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్ భాషా కి.కడప ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి కొరకు.మే 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ 58 నెలల కాలంలో నవరత్నాలే కాకుండా మేనిఫెస్టోలో లేని అనేక సంక్షేమాల గురించి కడప అభివృద్ధి గురించి ఓటర్లకు తెలియజేసి ఓటును అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తుమ్మలకుంట శివశంకర్ ,బండారు శివ కేశవ,జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శివప్రసాద్,మండల ప్రెసిడెంట్ తోట కృష్ణ, ప్రచార.కమిటీ సభ్యుడు అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు, ఆడవాల రామ కృష్ణ,సుదర్శన్ రాయల్ ,మస్తాన్ రాయల్ ,మాజీ కౌన్సిలర్ శ్రీరాములు,మాజీ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ హుస్సేన్,కోలా రవితేజ, కో ఆప్షన్ నెంబర్ పత్తిరాజేశ్వరి,మాజీ కౌన్సిలర్ స్వర్ణకుమారి పాల్గొన్నారు.

Format C-1

(For Candidate to publish in news Papers,TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25thSeptember, 2018,of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate :**Mallela Pavan Kumar Reddy,** S/o. S/o **Sri. M. Nagi Reddy,** R/o. 1-70-1, Yelakapalli, Nariganipalle Panchayathi, Chembkur post, Ramasamudram Mandal, Annamayya District, Andhra Pradesh-517417.

Name of political party : **Indian National Congress**

Name of Election : **AndhraPradesh Legislative Assembly Elections 2024**

Name of Constituency : **164, Madanapalle Assembly Constituency.**

I,**Mallela Pavan Kumar Reddy**, S/o. Sri.M.Nagi Reddy (name of candidate),a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S.No.	Name of Court	Case No. dated	Status of Cases(s)	Section(s)of Acts concerned and brief description of offence(s)
1	JFCM Court, Punganur	Crime NO. 484/2021 of Punganur P.S., Dt: 26-12- 2021	Under Investigation and Charge sheet not yet filed	Under section 427, 435 of IPC. Caused mischief and causing damage by fire with intent to cause damage to agricultural produce.

(B)Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not applicable since there was no conviction or pendency of any cases in any court taking cognizance of crimes	Not applicable	Not applicable

Sd/- Mallela Pavan Kumar Reddy,

164, Madanapalle Assembly Constituency

టమాటా మార్కెట్లో రైతుల ధర్నా

విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లె మార్కెట్లో టమాటాలను రైతులు పారబోసి ధర్నా నిర్వహించారు. టమాటా వ్యాపారులు, లారీ అసోసియేషన్ నాయకుల మధ్య వివాదం చెలరేగింది. ఈక్రమంలో వ్యాపారులు బుధవారం వేలం పాటలు బహిష్కరించారు. బయట లారీలను అనుమతించేంత వరకు టమాటా కొనుగోలు చేయమన్నారు. దీంతో ఆగ్రహించిన రైతులు టమాటాలు పారబోసి మార్కెట్ యార్డ్ వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో కదిరి రోడ్డులో భారీగా వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. కిలోమీటర్ల కొద్ది వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు భారీగా అంతరాయం ఏర్పడింది. పోలీసులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలికిరి సభకు బందోబస్తు వెళ్లడంతో అరకొరా పోలీసులు ధర్నాను అడ్డుకోలేకపోయారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తిందని స్థానికులు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి మదనపల్లిలో సమస్య పరిష్కారానికి కృషి చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు.

వర్ష బీభత్సం

విశాలాంధ్ర-రామసముద్రం: రామసముద్రం మండలం లో బుధవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో కురిసిన వర్షం భీభస్తం సృష్టించింది మండలంలోని అరికెల మాలేనత్తం మినికి పంచాయతీలలో కురిసిన వర్షానికి టమోటా కొత్తిమీర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది సుమారుగా 100 ఎకరాలలో టమోటా రైతులకు నష్టం జరిగింది 20 ఎకరాలలో కొత్తిమీర పంట నష్టం జరిగింది గోసువారిపల్లి గ్రామానికి చెందిన వరదారెడ్డి పట్టుగూళ్ల పెంపకం కోసం నిర్మించుకున్న షెడ్డు పూర్తిగా ధ్వంసం అయినట్లు తెలిపాడు నష్టపోయిన రైతులను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు

గెలుపు మాదే

గౌని వారి విజయ్ కుమార్ గౌడ్

విశాలాంధ్ర- రామసముద్రం: ప్రస్తుతం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే గెలుపు అని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్, మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెల విద్యాసాగర్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి యువ నాయకుడు రూపేష్ రెడ్డిలు తెలిపారు. బుధవారం మండలం లోని మాలేనత్తం పంచాయతీలో భారీగా స్థాయిలో వెయ్యి మందికి పైగా యువకులతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాషాకు సైకిల్ గుర్తుపై రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గెలుపు తెలుగుదేశం పార్టీకి లాంచనమేనని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు జూన్ నెల ప్రమాణ స్వీకారం చేస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బొమ్మను చెరువు మల్లికార్జున. రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మురళి సుధాకర్ రెడ్డి, కొండూరు రెడ్డప్ప ,మైనారిటీ నాయకులు అల్తాఫ్ భాష , రమేష్ జావీద్ , అమర, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయి

కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు, మాజీ ఎమ్మెల్యే ద్వారాకనాధ రెడ్డి పిలుపు
గాలివీడు రోడ్ షోలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయంటూ రాయచోటి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు పట్టణంలో గేటు నాలుగురోడ్ల కూడలి నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన రోడ్ షో లో మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు,మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారాకనాథ రెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ఏ గ్రామానికి వెళ్లినా కొండంత అభిమానం చూపిస్తూ ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని ఆదరుస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మీ అందరి ఋణం తీర్చుకునే అద్భుతమైన క్షణాలు త్వరలోనే రాబోతున్నాయన్నారు. నియోజకవర్గంలోనే అతిపెద్ద మండలమైన గాలివీడు ప్రజలు శ్రీకాంత్ రెడ్డిని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఓటు వేసి గెలిపించినప్పటికీ వెలిగల్లు జలాశయం నుండి తన మామిడి తోటకు నీళ్లిచ్చుకున్నారే గానీ కనీసం మండల ప్రజలకు త్రాగు,సాగునీటిని అందించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ గ్రామానికి వెళ్లినా మహిళలు ఖాళీ బిందెలతో ఎదురొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగళ్ళు జలాశయం గాలివీడు వాసుల హక్కు అని,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గాలివీడుకు తల భాగం లాంటి వెలిగళ్ళు జలాశయంలోని ప్రతీ నీటి బొట్టును మండలప్రజలకు త్రాగు,సాగునీటిని రూపంలో అందజేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఈప్రాంత ఎంపీని ప్రజలు మరచిపోయారని ఎద్దేవా చేశారు. వెలిగళ్ళు జలాశయం కాలువలు పనులు పూర్తి చెయ్యకుండా అప్పటి గుత్తేదారు ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డి నిధులు స్వాహాచేసి మండల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఇదే మండలంలో ఏ రైతులకైతే ట్రాన్స్ఫార్మర్స్ లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారో?పట్టా పాస్బుక్ దారులకు ద్రోహం చేశారో అసైన్డ్ మెంట్ కమిటీలో భూములు ఇవ్వకుండా స్వాహా చేశారో అలాంటి బాధితులకు టీడీపీ ప్రభుత్వం వచ్చిన ఆరు మాసాల్లోనే న్యాయం చేస్తామన్నారు. ఇక పోతే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని మొత్తం దోచుకుని అరాచక పాలన సాగిస్తూ ప్రశ్నించిన ప్రతిపక్ష టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో అక్రమ కేసులకు భయపడకుండా జండా మోసిన ప్రతీ కార్యకర్త తలెత్తుకునేలా అండగా ఉంటానన్నారు. మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు,మాజీ ఎమ్మెల్యే ద్వారాకనాథ రెడ్డిలను రాముడుతో కలసి ఒకే వేదికపై చూసిన అభిమానులు ఒక్కసారిగా పోటెత్తారు. అనంతరం వారిరువురు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తమ కుటుంబాలపై అభిమానం చూపిస్తూ,తమతో రాజకీయ ప్రయాణం చేస్తున్న అభిమానులు,కార్యకర్తలు మునుపటిలాగే ఈఎన్నికల్లో కూడా అధిష్ఠానం ప్రకటించిన కూటమి అభ్యర్థులైన అసెంబ్లీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు,పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **AHMED BASHA SHAIK BEPARI, S/o Late Abdul Khader Shaik Bepari, R/o C-17-284 (NEW) 19/420 (OLD), S.F.S.Street, Kadapa YSR Kadapa District - 516001.**

Name of political party: **INDEPENDENT**

Name of Election: **GENERAL ELECTION TO THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency: **126 - KADAPA ASSEMBLY CONSTITUENCY**

I AHMED BASHA SHAIK BEPARI a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.116 of 2024 dated 20.04.2024	Investigation Pending	Sec.171 (H) Illegal payments in connection with an election, Sec.188 Disobedience to order duly promulgated by a public servant.
2.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa, YSRDistrict AP	Crime No.102 of 2024 dated 08.04.2024	Investigation Pending	Sec.188 Disobedience to order duly promulgated by a public servant. Sec.171 (E) Punishment for bribery.
3.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.45 of 2023 dated 12.02.2024	Investigation Pending	Sec.506 Punishment for criminal intimidation
4.	2nd Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.402 of 2022 dated 14.11.2022	Investigation Pending	Sec.323 Punishment for voluntarily causing hurt.Sec.324 voluntarily causing hurt by dangerous weapons or means.Sec.506 Punishment for criminal intimidation.Sec.34 Acts done by several persons in furtherance of common intention.

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

House of people 126 Kadapa Assembly constituency

Sd/- AHMED BASHA SHAIK BEPARI
126 - KADAPA ASSEMBLY CONSTITUENCY

వైసిపినీ ఓడిద్దాం..అమరావతిని నిర్మిద్దాం

విశాలాంధ్ర బద్వేలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్సిపి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో దళిత బహుజనుల కు తీరని ద్రోహం చేశారని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తో పాటు 27 సంక్షేమ పథకాలు రద్దుచేసి నవరత్నాలను ఇతర వర్గాలకు మళ్లించిన జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు లేదని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్నఓబిగాండ్ల ఓబయ్య పేర్కొన్నారు. బద్వేల్ పట్టణంలోని కోట వీధిలో బుదవారం రాష్ట్ర అధ్యక్షులు వంగిపురం రెడ్డన్న గారి ఆదేశాల మేరకు కడప జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న వోబిగాన్ల ఓబయ్య పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీని ఓడిద్దాం అమరావతిని నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమం లో భాగంగా ఈరోజు బద్వేల్ పట్టణంలోని నిర్వహించిన కార్యక్రమంలో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు కే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కొని రెడ్డి రితీష్ కుమార్ రెడ్డి, బద్వేల్ అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలనతో ప్రభుత్వ పెద్దలు, దళిత బహుజనుల పట్ల వ్యవహరిస్తున్న విధానం సరైంది కాదని పాలక ప్రభుత్వ యంత్రాంగం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని మరువడం బాధాకరమని రానున్న ఎన్నికలలో ప్రజా వ్యతిరేక పాలనను అనుసరిస్తున్న ప్రభుత్వాలను ఎండబెట్టడమే ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక ముఖ్య ఉద్దేశమన్నారు.

ఆత్మీయ సమావేశంలో రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: గురువారం రోజు ఉదయం రాయచోటి మాసాపేటలో ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా/దూదే కుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మైనారిటీ సోదరులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వారి పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలలో దూదేకుల కులస్తులు వెనుకబడి ఉన్నారని వారి సంక్షేమ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.. మే 13వ తేదీ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి అయిన తను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే కమలం గుర్తుపై ఓటు వేసి ఎన్డీఏ కూటమి రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కూడా గెలిపించాలని కోరారు.

వైసీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని సర్పంచు లక్ష్మణ రెడ్డి,ఎంపీటీసీ శ్యామ్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణలు చేశారు. మండలంలోని కొత్తపల్లిలో గ్రామంలోని గరుగు పల్లి, పాతవట్టం వాండ్ల పల్లి, ఆర్ ఆర్ కాలనీ,చెరువు ముద్దర కుర్వపల్లిలలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొని మీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు ఓటు వేయాలని అభ్యర్తించారు.ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్, వెంకీ,విశ్వనాథ్, భాస్కర్, చిన్న రెడ్డి, ఆనంద్, పెద్ద రెడ్డిప్ప రెడ్డి,రామారావు, సంజీవ, వెంకటరమణ, చంద్ర,శ్రీరాములు, సుధాకర్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మైనార్టీలు, కాపుల సంక్షేమానికి టీడీపీ కృషి

నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీనవర్గాలను మైనార్టీలకు సేవలు అందించింది టిడిపి పార్టీ అని ఒకప్పుడు రాజకీయ నాయకులు వీరిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రం చూసేవారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి అన్నారు. బుధవారంబద్వేలు పట్టణం లోని సింగ సాని విజయ్ కుమార్ (బుజ్జి) సింగ సానిగురు రాజా దద్దం వెంకట సుబ్బయ్య , ఆధ్వర్యంలో కోటవీధి మిద్దెలపాలెం శివానగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వా త బీసీలకు మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత లభించింది అన్నారు.వైసిపి మోసపూరిత మాటలకు మరో మారు బోల్తా పడితే రాష్ట్రాన్ని చేజేతుల అంధకారంలోకి నెట్టిన వారం అవుతామని తెలిపారు.ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పలు సామాజిక రాజకీయ ఆర్థిక ప్రయోజ నాలు ముస్లిం మైనార్టీలకు బీసీలకు లభించాలంటే తప్పనిసరిగా అభివృద్ధికి బాటలు వేసే తెలుగుదేశం పార్టీ మద్దతు పలికిన బిజెపి టిడిపి జనసేన కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ కేవలం వైసిపి దౌర్జన్యాలు సమర్థవంతంగా అడ్డుకునేందుకు టిడిపి జనసేన బిజెపితో జట్టు కట్టాయని ఈ అంశానికి మతతత్వ రంగు పులిమి పబ్బం గడుపుకోవాలని వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడుతున్నారని నిజానికి బిజెపి పాలనలో మైనార్టీలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాలని తెలిపారు అందువల్ల స్వార్థసంకుచిత రాజకీయాలకు భిన్నంగా ప్రజాస్వామ్య ప్రగతిశీల వాదులంతా కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలిచారని కూటమి అభ్యర్థి అయిన తన గెలుపుకు వీరి సహాయ సహకారాలు ఎంతైనా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్రెడ్డి తుడిమెర్ల వెంకటసుబ్బయ్య వార్డ్ ఇంచార్జ్ కొంకల రామకృష్ణ రవి బాలిశెట్టి వెంకటేశ్వర్లు బాలిశెట్టి శ్రీనివాసులు సనబాల వెంకటేశ్వర్లు తుడిమెర్ల సాయి వేముల ప్రసాద్ తుడిమెర్ల మల్లీ జనసేన నాయకులు సింగ సాని వెంకటసుబ్బయ్య తూడిమెర్ల మురళి బిజెపి టిడిపి జనసేన నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు

వైసిపి రాక్షస పాలనకు చమరగీతం పాడాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలోని వైసిపి రాక్షస పాలనకు చమరగీతం పాడాలని కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఓటర్లను కోరారు. బుధవారం బిల్లుపాటిపల్లి, మాధవరంపోడు తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కురుక్షేత్రానికి కూటమి సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జన సునామీ మధ్య ముమ్మర ప్రచారాన్ని చేపట్టా రు. స్థానిక ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. ముక్కా రూపానందరెడ్డికి, కస్తూరి విశ్వనాథ నాయుడుకి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగరాజు రవికుమార్ రాజు లకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూరపురాజు సుబ్బరాజు, ఎన్ఎస్ఆర్, పులెల రమేష్ బాబు, కంచిరాజు రామరాజు, సుబ్రమణ్యం రాజు, శేఖర్ రాజు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్య సంస్థల అధినేత పందిటి డేవిడ్ టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పొద్దుటూరు రోడ్డు లోని ఎస్సిసిఆర్ కళ్యాణ మండపంలో బుధవారం మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో భద్రి పల్లె గ్రామానికి చెందిన విద్యావేత్త, బడుగు బలహీన వర్గాల నుండి ఆదరణ కలిగిన జెఫన్యా విద్యా సంస్థల అధినేత పందిటి డేవిడ్ ఆయన కుమారుడు జపన్య అనుచర వర్గం పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ వారికీ టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలపై ఎన్నో అరాచకాలకు పాల్పడిం దన్నారు. ఎస్సీ ఎస్టీలను కొట్టడం,తన్నడం చంపడం శవాలను ఇంటికి పంపడం లాంటి ఎన్నో దుర్మార్గపు చర్యల కు ప్రభుత్వం పాల్పడింది అన్నారు. ఈ ప్రభుత్వా నికి దళితులు అంటే అంత చులకనా అని ప్రశ్నించారు. దళితులు ఎదురు తిరిగితే ప్రభుత్వం అంతం కావడం ఖాయమన్నారు.ఎస్సీ, ఎస్టీలు ఉన్న ప్రతి గ్రామంలో తిరిగి వారి సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డేవిడ్ హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నేను పేదరికం నుండి వచ్చిన వ్యక్తినని పేదల బాధలు ,బడుగు బలహీన వర్గాల స్థితిగతులు తనకు తెలుసునన్నారు.వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఎటువంటి పదవి ఆకాంక్ష లేకుండా పార్టీకి సేవ చేసేందుకు వస్తానని వచ్చిన డేవిడ్ కు అండగా ఉంటానన్నారు. రెండుసార్లు ఓడిపోయిన ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. డేవిడ్ కు ప్రజలకు సేవ చేసేలా మంచి అవకాశం కల్పిస్తానని సుధాకర్ యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చాక మందు బాబులకు నాణ్యమైన మద్యాన్ని ఇస్తామన్నారు. నియోజకవర్గంలోప్రతి గ్రామానికి స్మశానము ,రాజోలు ఆనకట్ట నిర్మాణము అభివృద్ధి పనులు చేపట్టి మైదుకూరు నియోజకవర్గంను రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. మరో కొద్ది రోజుల్లో ఎన్నికలు ఉన్నందున రెండుసార్లు ఓడిపోయిన తనను తమ ఓటుసైకిల్ గుర్తుపై వేసి ఒక్కసారి గెలిపించి అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల బాబు, గాలి వెంకటసుబ్బయ్య, గుత్తి నారాయణ, పెరుగు నారాయణ యాదవ్, సుదర్శన్, బిపి సుధ, యాపరాల చిన్న, పసల సుధాకర్, లాజర్, శీనయ్య, శ్యామ్, చిన్నయ్య, వంశీ పాల్గొన్నారు.

ఐటిఐ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లి లోని శ్రీ కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐ లో 24 -25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు10వ తరగతి పాస్ మరియు ఫెయిల్ అయిన విద్యార్థులు వివిధ కోర్సులలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రసాదరావు తెలిపారు ఐటిఐ లో ఎలక్ట్రిషన్ ఫిట్టర్ సివిల్ డీజిల్ మెకానిక్ వెల్డర్ మరియు ప్లంబర్ కోర్సులు కలవని జూన్ 10వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఇతర వివరాలకు కళాశాలలో ప్రిన్సిపల్ను సంప్రదించాలని కోరారు.

టిడిపిని గెలిపించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో అరాచక పాలన పారదోలాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని తెలుగుదేశం నాయకులు బుధవారం కడప నగరంలోని 7రోడ్లు, పాతరిమ్స్ సర్కిల్ ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి ఆర్ మాధవి రెడ్డి ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డిల సైకిల్ గుర్తుకు ఓట్లు వేసిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు గోవర్ధనరెడ్డి, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని చంద్రబాబు పాలన ప్రజలు కోరుకుంటున్నారని చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ 6 ప్రజలను ఆకట్టుకున్నాయని ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు పీరయ్య, జనార్దన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జరి జయరామ్, ఎస్సీ సెల్. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మాలపాటి సుబ్బారాయుడు, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి గద్దం శ్రీనివాసులు, టిడిపి నేతలు ఖాసీం, బాలకృష్ణలు పాల్గొన్నారు.